నేటి దినపత్రిక
సూర్య
గురువారం
11 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా



# దోబూచులాడుతోన్న... నర్సరావుపేట, గుంటూరు ఎంపీ

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**



ఎన్నికలు దగ్గర పడతోన్న కొలది ప్రధాన పార్టీలలో ఉత్కంఠ నెలకొంటోంది.ముఖ్యంగా అభ్యర్ధులు ఎంపిక విషయంలో పార్టీలు జల్లడ పడుతున్నాయి.ఆర్థిక, అంగ బలం ఎక్కఉవగా ఉన్న వారిని ఎంపిక చేస్తున్నారు.ముఖ్యంగా సామాజిక సమీకరనం అంటూనే సం'కుల' సమరాన్ని ప్రోత్సహిస్తున్నారు. దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో తొలి నుంచి ఇదే జరుగుతోంది. ఒక పార్టీ ఒక కులం వారిని ఎంపిక చేస్తే..ప్రత్యర్ధి పార్టీ కూడా అదే కులం వారిని ఎంపిక చేసి తాంబూలాలు ఇచ్చాం ఇక తన్నుకు చావండి అన్న విధంగా రాజకీయం చేస్తున్నారు.కుల రక్కసి కప్పిపెట్టడానికి సామాజిక అంశాన్ని తెరపైకి తీసుకు వస్తున్నారనేది సుస్పష్టం. ఇదిలావుండగా, అధికార పార్టీ గత నెల రోజులుగా అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్ధులును ఎంపిక చేస్తోంది. వివిధ సర్వేల ఆధారంగా అసెంబ్లీ పార్ల మెంట్ అభ్యర్ధులను ఎంపిక చేస్తోన్న ముఖ్యమంత్రి, వైసిపి మిగతా 3వ పేజీలో

- గుంటూరు 'లావు' అయితే మోదుగుల పేట
- మోదుగుల పేట అయితే నర్సరావుపేట లావు
- లావు, మోదుగుల మధ్య నలుగుతోన్న ఎంపిక
- లావును గుంటూరు వెళ్ళమంటోన్న సిఎం జగన్
- నాకు నర్సరావుపేట ఇవ్వండి అంటోన్న 'లావు'




# ఇండో -ఇజ్రాయిల్ ప్రాజెక్ట్‌ను సద్వినియోగం చేసుకోండి

- ప్రాజెక్టు నిర్మాణంతో రైతులకు మేలు
- ప్రాజెక్టు విధానాలతో అధిక దిగుబడులు పొందాలి
- ఇన్‌పుట్ ఖర్చులు తక్కువగా.. దిగుబడులు అధికంగా పొందవచ్చు
- ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

వ్యవసాయ ఆధారితమైన పలనాడులో ఇండో ఇజ్రాయిల్ ప్రాజెక్ట్ నిర్మాణం ఎంత ఉపయోగకరమని, రైతులు దీన్ని సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు పొందాలని నరసరావుపేట ఎంపీ లవ్ శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. అతి తక్కువ నీరు, రసాయనాలు వాడకంతో అధిక దిగుబడులు పొందుతూ ఆదర్శవంత దేశంగా నిలిచిన ఇజ్రాయేల్ దేశపు సాంకేతికతలను అందించే ఇండో - ఇజ్రాయేల్ సెంటర్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ప్రాజెక్టు.. వ్యవసాయాధారితమైన పల్నాడులో ఏర్పాటు కావటం రైతులకు ఎంతో శుభతరుణం అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు అన్నారు. నకరికల్లు మండలం గుండ్లపల్లి వద్ద 25.57ఎకరాల్లో రూ.10.61కోట్లతో అత్యాధునిక లేబరేటరీలతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో ఏర్పాటు అవుతున్న ఇండో - ఇజ్రాయేల్ ప్రాజెక్టుకు బుధవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నార్ గిలోన్ ( భారతదేశంలో ఇజ్రాయేల్ రాయబారి) హాజరయ్యారు. వీరికి ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మిగతా 3వ పేజీలో

# పల్నాటి ప్రాసస్యతను భావితరాలకు అందించాలి

- పల్నాటి చరిత్ర అందరికీ తెలియాలి
- ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



3 లో








## గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో

# కోడిపందాలు

- ప్రశ్నించిన విలేకరిని చంపేస్తానంటూ బెదిరింపులు
- డీఎస్పీకి ఫిర్యాదు చేసిన మీడియా ప్రతినిధులు
- ఎంతటి వాళ్ళు అయినా వదిలి పెట్టేది లేదన్న డీఎస్పీ

**నరసరావుపేట మేజర్ న్యూస్**

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన విద్యా సంస్థలే వారిని పక్కదారి పట్టిస్తున్నారు. నరసరావుపేటలోని గుంటూరు ఆక్స్ ఫర్డ్ స్కూల్లో సంక్రాంత్రి సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాల్లో నిషేధించబడిన "కోడి పందాలు" ప్రదర్శించారు. ఇప్పటివరకు రహస్యంగా ఎక్కడో ఊరి పొలాల్లో నిర్వహించే కోడిపందాలని ఒక విద్యాలయం నిర్వహించటం విద్యార్థుల తల్లిదండ్రులను ఆశ్చర్యపరిచింది. ఈ సంఘటనకు సంబంధించి ఒక విలేఖరి స్కూల్ ప్రిన్సిపాల్‌ని ఫోన్ ద్వారా వివరణ కోరగా అది తప్పు అన్న విషయం నాకు తెలియదని సమాధానం చెప్పింది. అంతేకాకుండా కోడి పందాలు మిగతా 3వ పేజీలో

## సత్తెనపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ కి 3 లక్షల రూపాయలు మంజూరు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:



సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్య శాలకు 3 లక్షల రూపాయల నిధు లను ఏపీ ఎమ్మెస్ ఐడి ఈఈ శ్రీధర్ ప్రసాద్ మంజూరు చేశా రు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ, గర్భిణీ స్త్రీలకు పోస్ట్ ఆపరేటివ్ వార్డుని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయాలని సంకల్పించారు. దీనికి గాను ఏసీలు అవసరమని ఏపీ ఎమ్మెస్ ఐడి ఇంజనీర్ శ్రీధర్ ని కోరగా, ఆయన స్పందించి వెంటనే మంజూరు చేయడం జరిగింది. ప్రతి నెల సుమారు 170 నుంచి 200 గర్భిణీ స్త్రీలు ప్రసవాలు జరుగుతాయని వారందరికీ కార్పొరేట్ వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కొత్త రామకృష్ణ తెలియజేశారు. మంత్రి అంబటి రాంబాబు చొరవతో హాస్పటల్ ఎంతో అభివృద్ధి చెందిందని భవిష్యత్తు లో కూడా అలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఇంజనీర్ శ్రీధర్ ప్రసాద్ మాట్లాడుతూ.. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఎంతో సేవాభావంతో సేవాందిస్తున్నాడని, మేము ఎన్నో హాస్పిటల్స్ పనిచేశామని, ఇలాంటి వ్యక్తిని మేము ఎక్కడా చూడలేదని కొనియాడారు. కొత్త రామకృష్ణ అభ్యర్థన మేరకు ఈరోజు పోస్టు ఆపరేటివ్ వార్డుకి ఏసీలు పరికరాలు అందిస్తామని తెలియజేశారు. దీనివల్ల గర్భిణీ స్త్రీలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని దీనిలో మా వంతు సహాయం అందిస్తున్నామని తెలియజేశారు.

## ఇంటి వద్దకే పారదర్శకంగా పెన్షన్-కోమ్మినేని బుజ్జి



గురజాల, మేజర్‌న్యూస్

కులాలు, పార్టీలను చూసి గత జన్మభూమి కమిటీ లాగా పింఛన్ మంజురులో అక్రమాలు, అన్యాయాలు చేయకుం డా వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఒకటో తేదీన నేరుగా పారదర్శకంగా ఇంటి వద్దనే పింఛన్ పంపిణీ చేస్తున్నామని, ఇచ్చిన మాట ప్రకారం రూ. మూడువేల రూపాయలు పించన్నుముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంది స్తున్నారని ఎంపీపీ కోమ్మినేని నారాయణమ్మ బుజ్జి అన్నారు. మండలంలోని పులిపాడు గ్రామ సచివాలయం పరిధిలోని కొత్తగా మంజూరు అయిన పెన్షన్లు పులిపాడు సచివాలయంలో బుధవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పులిపాటి సొసైటీ ప్రెసిడెంట్ మనం గురవయ్య, కోఆప్షన్ సభ్యులు. షేక్ పీర్ అహ్మద్, నాయకులు రోశయ్య, శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి 10 లక్షలు



వినుకొండ, మేజర్‌న్యూస్

ప్రమాదం లో మరణించిన వ్యక్తికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం వినుకొండ పట్టణంలోని నరసరావుపేట రోడ్డు నందుగల బిపిఎల్ పెట్రోల్ బంకు లో గత 15 సంవత్సరాల గా ఉద్యోగం చేస్తున్న మేడిపల్లి శ్యామ్యూల్ బాబు ప్రమాదవశత్తు మూడు నెలల క్రితం అందుగుల కొత్తపాలెం వద్ద గుర్తుతెలియని వాహనం గుద్దగా అక్కడికక్కడే మరణించారు. అతని భార్య విజయ(25) కూతురు ఆరాధ్య(3) కుమారుడు అజయ్(6) కుటుంబం పెట్రోల్ బంకు యాజమాన్యం గతంలో వారి వద్ద పనిచేయుచున్న ఉద్యోగస్తులందరికీ యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ పాలసీ కట్టియున్నారు. వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీ కట్టి ఉన్నారు. ఈ ఇన్సూరెన్స్ కంపెనీ సీనియర్ ఏజెంట్ బి. ఎం. కోటేశ్వర రాజు సహకారంతో పూర్తిగా 10 లక్షల రూపాయలు శాంక్షన్ చేయించి ఈరోజు చెక్కును భార్య విజయ కుటుంబానికి పిల్లలకి అందజేశారు. కుటుంబ సభ్యులు పెట్రోల్ బంక్ యాజమాన్యానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంకు యాజమాన్యం పెనుగొండ ఆంజనేయులు బిఎంకె. రాజు, ప్రసన్నకుమార్, బంకు సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం: ఏఐటీయూసీ



వినుకొండ, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో గత రెండు వారాలుగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కరించడంలో మొండి వైఖరి వ్యవహరించడంతో నేడు వినుకొండ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు "వంటావార్పు" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పట్టణంలోని ప్రధాన వీధులు లాయర్ స్ట్రీట్, కొత్తపేట, పల్నాడు రోడ్, బస్టాండ్ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా లిబిక్షాటనలి చేయడం జరిగింది. ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ: "ప్రభుత్వం కార్మిక సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్ధి లేదని అంగన్వాడీ కార్మికులు గత నెల రోజులుగా సమ్మె చేస్తుంటే మున్సిపల్ కార్మికులు గత రెండు వారాలుగా సమ్మె చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి వీరి సమస్యలు కనబడట్లేదా అని నేను అధికారంలోకి రాగానే వీరి సమస్యలు తీరుస్తానని చెప్పి అధికారంలోకి వచ్చినాక ఏరు దాటినాక తట్ట తగలేసినట్టు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని వృధాగా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ "ఆడదాం ఆంధ్ర" పేరుతో కోట్లు ఖర్చు పెడుతూ ఐదేళ్ల క్రితం 3000 రూపాయలు పెన్షన్ ఇస్తానని చెప్పి వృద్ధులు, వితంతువులు, వికలాం గులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి ?250 చొప్పున పెంచుకుంటూ పోతానని చెప్పి ఈరోజు ఐదేళ్లు అయి పోయినాక మూడు వేల రూపా యలు పెన్షన్ ఇస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా నేనే 3000 ఇస్తున్నానని చెప్పి గొప్పలు చెప్పుకుంటూ బహి రంగ సభలు పెట్టి కోట్లాది రూపాయలు వృధా ఖర్చు చేస్తూ తాడేపల్లి నుంచి విజయవాడ వెళ్ళటానికి కూడా హెలికాప్టర్ వాడుతూ, ప్రజల సొమ్మును విచ్చలవిడిగా ఖర్చు పెడుతూ, విశాఖపట్నంలో ఋషికొం డను పగల కొట్టి అక్కడ ఒక ప్యాలెస్ ను నిర్మించుకొని, ఆ ప్యాలెస్ లో కూడా తాను వాడుకునే బాత్రూం కూడా కోట్ల రూపాయల ఖర్చుపెట్టి ప్రజల సొమ్మును ఆ విధంగా ఖర్చు చేస్తూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగున్నర ఏళ్లలో నిత్యవసర ధరలు పెట్రోలు, డీజీలు ,గ్యాస్ ,కరెంటు చార్జీలు ఇట్లా అన్ని రంగాలు పెంచుకుంటూ పోయి కార్మికులు జీతాలు పెంచమంటే కనీసం వారి సమస్యను వినటానికి గాని వారి సమస్యల పట్ల మాట్లాడటానికి కూడా సమయం కేటాయించకుండా కార్మికులు పట్ల నిర్లక్ష్య వైకరి వహిస్తున్న జగన్మోహన్ రెడ్డి గారు వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించ కపోతే కార్మికులు చేసేటువంటి ఆందోళన కార్యక్రమాన్ని మరింత రుద్ధతం చేస్తామని ప్రభుత్వంపై బూదాల శ్రీనివాసరావు మండిప డ్డారు". కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు ఉలవులపుడి రాము, ఏఐటీయూసీ నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పెరపు మల్లికార్జున, మున్సిపల్ వర్కర్ సీనియర్ నాయకులు సంపెంగల అబ్రహం రాజు, రాచపూడి ఏసుపాదం, పచ్చి గొర్ల ఏసు, సంపెంగల జాను, మంద ఇశ్రాయేలు, మంద మంగయ్య, బూదాల నాగరాణి, పందుల సారమ్మ, ఊదర రామకోటి, కేసనపల్లి రాములు, ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్ఎస్పిలో ధనుర్మాస వేడుకలు





వినుకొండ, మేజర్‌న్యూస్

ధనుర్మాస మహోత్సవలలో ను పురస్కరించుకుని నరసరావుపేట రోడ్డు ఉన్న ఎన్ ఎస్ పి కాలనీ గ్రౌండ్ నందు మైదానంలో ఒకే వేదిక మీద 9 దేవాలయాల నుంచి సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఒకే వేదిక మీద పూజలు అందు కున్నారు అలానే వేలాది మంది భక్తులు కృష్ణుడికి హారతులు సమర్పించారు విజయవాడ నుండి వేద పండితులు అందరూ వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు వినుకొండ చిన జీయర్ స్వామి భక్తురాలు బావనాసి మల్లికా ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఘనంగా ధనుర్మాస మహోత్సవం నిర్వహించారు. ఈ ప్రత్యేక ప్రవర్చన కు త్రిదండి అహోబిల రామానుజ స్వామి పాల్గొని పర్యవేక్షణలో పూజలు పలు ప్రవచనాలు చేసి..ధనుర్మాస ప్రత్యేక ను వివరించారు. ఈ మహోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బాలికల , మహిళలు కోలాటాలు భక్తులు ఆకట్టుకున్నాయి

## శ్రీకృష్ణ పరమాత్మ కి ప్రత్యేక పూజలు



వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణంలోని పప్పు బజార్ నందు ధనుర్మాసాన్ని పురస్కరించుకొని వినుకొండ గీత మందిరంలో అధ్యక్షురాలు అడ్డగిరి. లక్ష్మీదేవి, ఆధ్వర్యంలో శ్రీకృష్ణ పరమాత్మ కి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో భాగంగా భక్తులు 108 రకాల వంటకాలతో ప్రసాదలను స్వామివారికి సమర్పించి వారి భక్తిని చాటుకున్నారు.గత 15 ఏళ్లుగా గీత మందిరంలో ధనుర్మాస పూజా కార్యక్రమాలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని.. భక్తుల సహకారంతోనే ఈ కార్యక్రమాన్ని చేయగలుగుతున్నామని నిర్వాహకురాలు తెలిపారు. అడ్డగిరి లక్ష్మీ దేవి.గర్రె అనురాధ. కజ్జాయం రాణి. తాత కళావతి. కురపటి నాగ మల్లీశ్వరి. చితిరాల భావని.పొత్తూరి శకుంతల, సన్నీ శెట్టి. సుజాత, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీ కాకతీయ విద్యాసంస్థల్లో సంక్రాంతి శోభ



పెదకూరపాడు, మేజర్ న్యూస్

శ్రీకాకతీయ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీకాకతీయ జూనియర్ కళాశాలలో మరియు శ్రీకాకతీయ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి యున్నారు. వాటిలో ప్రథమ , ద్వితీయ, తృతీయ ముగ్గులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. అదే విధంగా కాన్సోలేష న్బహుమతులు ఇద్దరికీ మరియు పోటీలో పాల్గొన్న విద్యార్థినులందరికీ బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో N.R.I భాను ప్రకాష్ , శ్రీకాకతీయ ఎడ్యకేషనలో సొసైటీ అధ్యక్షులు శీలింనేని ఇందిరా దేవి , డైరెక్టర్ శీలింనేని సాంబశివరావు , సెక్రటరీ & కరస్పాండెంట్ దీవి లలిత బాబు, కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ బాబు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

అచ్చంపేట మండలం పెద్దపాలెం గ్రామం లో ఎస్టీ కాలనీకి చెందిన దంతాల నాగరాజు ఇల్లు పూర్తిగా కాలిపోయినది, ఈ అగ్ని ప్రమాదంలో ఆస్తి నష్టం 40 వేల రూపాయల డబ్బులు, బంగారం, వెండి వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయిపోయినాయి. ఈ ప్రమాద విషయం తెలు సుకున్న పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి , పెద్దపా లెం గ్రామ సర్పంచ్ నెల్లూరు చంద్రబాబు, 5000 రూపాయల ఆర్థిక సహాయం మరియు 50 కేజీల బియ్యం, దుప్పట్లు, బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# దోబూచులాడుతోన్న.. నర్సరావుపేట, గుంటూరు ఎంపీ

(మొదటి పేజీ తరువాయి)

అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను మార్చుతూనే మరో కొన్నంటిలో కొత్త వారికి అవకాశాలు ఇస్తున్నారు. ఇందులోభాగంగా చిలకలూరి పేట అభ్యర్థిని మార్చారు. ఇక్కడ మల్లెల రాజేస్‌నాయుడును ఎంపిక చేసిన జగన్ నర్సరావుపేట సిటింగ్ ఎంపి కృష్ణదేవరాయలును గుంటూరుకు మార్చాలని నిర్ణయించుకున్నారు. ఈవిషయం ఎంపిక కూడా తెలియజేసింది. అయితే తాను నర్సరావుపేటకే ప్రాతినిధ్యం వహిస్తానని కృష్ణదేవరాయలు అధిష్టానం కు తేల్చి చెప్పారు. దీనిని పరిగణలోకి తీసుకున్న అధినేత వైఎస్ జగన్ వెంటనే మోదుగుల వేణుగోపాలరెడ్డిని రంగంలోకి దించారు. కమ్మమ సామాజిక ఓటర్లు అధికంగా ఉన్న గుంటూరు జిల్లాలో కృష్ణదేవరాయలు పోటీ చేస్తేనే బాగుంటుందన్న సమాచారం మేరకు ముఖ్యమంత్రి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే పల్నాడు ప్రాంతంలో వివిధ ప్రాజెక్టులు తీసుకువచ్చిన కృష్ణదేవరాయలు ఇక్కడి నుంచి పోటీ చేస్తే వైసిపికి మంచిదన్న అభిప్రాయం పల్నాడు వాసుల్లో వ్యక్తమవుతోంది. దీంతో అధిష్టానం ఆలోచనలో పడ్డట్లు సమాచారం అందులోంది. మోదుగలను గుంటూరు నుంచి పోటీ చేయిస్తే ఎలా ఉంటుందన్న భావన వ్యక్తమవుతోంది. దీంతో ఇద్దరిని పరిగణలోకి తీసుకున్న వైసిపి అధిష్టానం మోదుగల వేణుగోపాలరెడ్డి ని సర్సరావుపేట పంపిస్తే..లావు కృష్ణదేవరాయులును గుంటూరుకు పంపించాలి. ఒక వేళ మోదుగల ను గుంటూరు లో వేస్తే లావును నర్సరావుపేటలోనే పోటీ చేయించే అవకాశం ఉంది. అయితే మోదుగల గుంటూరులో పోటీ చేయడానికి అంగీకరిస్తారా..అన్న ప్రశ్న ఎత్పన్న మవుతోంది. ఇప్పటికే ఆ కుటంబం నుంచి ఆర్కే వెళ్ళిపోయిన నేపథ్యంలో మొదటినుంచి జగన్‌ను అంటిపెట్టుకుని ఉన్న కుటుంబానికి ఎదో ఒక సీటు ఇవ్వాల్సఇ ఉన్న క్రమంలో సిఎం జగన్ గుంటూరుకుమోదుగలను ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. లేని పక్షంలో క్దొఇగా పొరపాటుగా ఆలోచించినా రెండు ఓడిపోయే అవకాశం ఉంది. ఇలాంటి తరుణంలో రెండు ఎంపి సీట్లు ఓడిపోవడానికి ముఖ్యమంత్రి ఇష్టపడకపోవచ్చు. దీంతో నర్సరావుపేటకు లావు కృష్ణదేవరాయలునే ఎంపిక చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## ఇండో -ఇజ్రాయిల్ ప్రాజెక్ట్‌ను సద్వినియోగం చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి)



ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ గతంలో పల్నాడు ప్రాంత రైతులు వ్యవసాయం పరంగా.. సకాలంలో వర్షాలు పడక, బోర్లు వేసే స్తోమత లేక, కరెంట్ చార్జీలు అధిక భారంతో ఇబ్బంది పడిన పరిస్థితులు ఉన్నాయన్నారు. వైస్. రాజశేఖర్ రెడ్డి హయంలో పురోగతి వచ్చి ఆదాయం రావటం మొదలయ్యిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఇన్పుట్ ఖర్చులు.. ఎరువులు అధికంగా, నీటిని అధికంగా వాడాల్సినందు వల్ల.. వచ్చే ఆదాయం, రైతు పెట్టుబడులు సమానం అవుతున్నాయని, లాభాలు వచ్చే స్థితి ఉండటం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులను అధిగమించాలంటే.. ఇండో – ఇజ్రాయేల్ వంటి ప్రాజెక్టులు ఉపకరిస్తాయని అన్నారు. ఇజ్రాయేల్ దేశంలో అతి తక్కువ నీటి లభ్యత ఉన్నప్పటికీ.. ఉన్న వసతులతోనే ఆ దేశం అధిక దిగుబడులు సాధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ను ఏర్పాటు చేసి.. కొత్త విధానాలతో ఎలా దిగుబడులు పొందొచ్చో, ఎలా లాభాలు బాట పట్టచ్చో చేసి చూపించ వచ్చని.. తద్వారా రైతులు ఆ వైపు మరలుతారన్నారు. పలనాటి రైతాంగం దీనిని వినియోగించుకుంటారని ఎంపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాఖ మంత్రి అంబటి రాంబాబు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులుగా తలారి నాని

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా తలారి నాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను స్థానిక విజయవాడ ఐలాపురం హెూటల్లో బుధవారం రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు విడుదల చేశారు. రాష్ట్రంలో ఉన్న మాదిగలకు న్యాయం చేయా లని ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని ఇటీవల ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డిని కలిసి మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని ముఖ్యమంత్రి వారికి తెలియజేయడం జరిగింది అని దాసరి సువర్ణ రాజ్ అన్నారు. పల్నాడు జిల్లాలో ఎక్కువ శాతం ఉన్న మాదిగలకు న్యాయం చేయటం కోసమే సమర్థత కలిగిన ఒక దమ్మున్న నాయకుడు ఇప్పటికే పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న తలారి నానికి పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా వెన్నుకోవటం మాదిగలకి ఒక అదృష్టంగా భావిస్తున్నాను అని సువర్ణ రాజు అన్నారు. ఈ సందర్భంగా తలారి నాని మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చినటువంటి రాష్ట్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు గారికి జాతీయ అధ్యక్షులు వారికి రాష్ట్ర కమిటీకి ముఖ్యంగా మాదిగ జాతి పెద్దలకు నా కృతజ్ఞతలు తెలియజేశారు.

# పల్నాటి ప్రాసస్యతను భావితరాలకు అందించాలి





**గురజాల, మేజర్ న్యూస్ :** పలనాటి చరిత్ర ప్రాసస్యాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆకాంక్షించారు. గురజాలలో పల్నాటి చరిత్రలో మకుటమాయంగా నిలిచిన అనుగురాజు విగ్రహానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనాటి పల్నాటి భౌగోళిక స్వరూపాన్ని కూడా అందరికీ తెలియ చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పల్నాటి చరిత్ర ను మినీ భారతం గా అభివర్ణించారు. మహాభారతంలో మనిషి జీవన విధానంలో దాగి ఉన్న అనేక అంశాల%అబ% తెలియజేసినట్లే పల్నాటి చరిత్రలో అలాంటి పాత్రలే కనిపిస్తాయన్నారు. మనిషి జీవన విధానంలో ఏ విధంగా నడుచుకోవాలో అలాంటి పాత్రలు, చరిత్రలో ఇమిడి ఉన్నాయన్నారు. రాజకీయాలకు వ్యక్తులు, వ్యూహాలు, పౌరుషం, రోధాగ్ని, వాటి వల్ల వచ్చే అనర్ధాలు అన్ని చూపిస్తా అన్నారు. ఇలాంటి పాత్రలను తీసుకొని మన జీవన విధానం ఎటు పయనించాలో తెలుసుకోవాలన్నారు. ఇప్పటికే పల్నాటి ప్రభావాన్ని ప్రభావాన్ని తెలియజేసే నాయకురాలు నాగమ్మ, బ్రహ్మనా యుడు కథలను గ్రామాల్లో తెలియచెప్తున్నా రన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఏట నిర్వహించే పల్నాటి ఉత్సవాలు ప్రపంచానికి చాటిచెబుతున్నా యన్నారు. అలాంటి ఉత్సవాలు పల్నాటి ప్రాసశ్యాన్నీ చాటి చెబుతున్నాయన్నారు. పల్నాడు వ్యాప్తంగా పల్నాటి వీరుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే కన్నమదాసు, నాయకురాలు నాగమ్మ, గురజాలలో బ్రహ్మ నాయుడు విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కలకండ ఆంధ్రయ్య, కొమ్మినేని వెంకటేశ్వరరావు, కొమ్మినేని రవి, మండల కన్వీనర్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్ ప్రవేశ పెట్టిన గ్రామ వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శముగా నిలిచిందని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నూతన పెన్షను పంపిణీ, ఆడుదాం ఆంధ్రా కార్యక్రమము ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఎన్నికలకు ముందు నిర్వహించిన ప్రజాసంకల్ప పాదయాత్రలో పెన్షన్లు పెంచుతానని ఇచ్చిన హామీని నెరవేర్చారని అన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో పెన్షన్లు తీసుకునే ముసలి వాళ్ళు, దివ్యాంగులు, వితంతువులు పంచాయతీ కార్యాలయాలు చుట్టూ తిరిగి నానా ఇబ్బందులు పడే వారని అన్నారు. సియం జగన్ ప్రవేశ పెట్టిన గ్రామ వాలంటీర్లు ప్రతి నెల 1న ఇంటి తలుపు తట్టి పెన్షన్లు ఇవ్వటం వలన పెన్షన్ దారులు ఎంతో సంతోష పడుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు వాలంటీర్లను సంచులు మోసేవారని, ఇళ్ళలో ఆడవాళ్ళు ఉన్నారని





ఎద్దేవా చేశారని అన్నారు. కరోనా కష్టకాలంలో వాలంటీర్లు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. జగన్ ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత పెన్షన్లు 2000లకు పెంచుతూ తొలి సంతకం చేశారని అన్నారు. తర్వాత సంవత్సరమునకు 250 రూపాయలకు పెంచుతూ ఇప్పుడు 3000 రూపాయలు ఇస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో పెన్షన్ తీసుకునే వారు మరణిస్తేనే కొత్త పెన్షన్ ఇచ్చేవారని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి హయాంలో అర్హులైన వారందరికి పెన్షన్లు ఇచ్చేవారని, ఆయన తనయుడు ప్రస్తుత సియం జగన్ ఈ విధానాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గల క్రీడాకారులలో నైపుణ్యం, ప్రతిభను వెలుగులోకి తీసుకునేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమము ప్రవేశ పెట్టటం జరిగిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరలా జగన్ ముఖ్యమంత్రిని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఇప్పుడన్న పథకములు నిలిచిపోతాయని అన్నారు. అనంతరం నూతన పెన్షన్లు పంపిణీ చేశారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమము ప్రారంభించి శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొద్ది సేపు ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అదే విధంగా నాబార్డు నిధులతో పాఠశాల లో నిర్మించిన తరగతి గదులను, లైబ్రరీ రూములన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.అంకారావు, ఎండిఓ కె.మ్యాథ్యూబాబు,ఎంపిపి గడ్డం వెంకట్రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ, ఇన్ చార్జ్ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, మాజీ సర్పంచ్ గెల్లి చిన కోటిరెడ్డి,విఆర్ఓ పడాల సుబ్బారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కురుగంటి శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల నాయకులు పచ్చవ రవీంద్ర బాబు, చపారపు సంజీవరెడ్డి, కల్లి సుబ్బారెడ్డి, పోతులూరి సుబ్బారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, డ్వాక్రా గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

# గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో కోడిపందాలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వాహణ స్కూల్‌కి ఎటువంటి సంబంధం లేదని, పూలు బిల్డింగ్ యజమాని రమణారెడ్డి నిర్వహిం చారని తెలిపింది. అనంతరం కొంతసేపటి తర్వాత ఆ స్కూల్ డైరెక్టర్ విలేఖరికి ఫోన్ చేసి దుర్భాష లాడారు. చంపేస్తామని బెదిరించారు. దాంతో అప్రమత్తమైన విలేకరి బుధవారం పల్నాడు జిల్లా ప్రెస్ క్లబ్ సహకారంతో డీఎస్పీ మహేష్ ని కలిసి ఫోన్ సంభాషణ రికార్డులను చూపించి ఫిర్యాదు చేశారు. స్పందించిన డి.ఎస్.పి ఇది చాలా అమానుష సంఘటనని అన్నారు. స్కూల్లో ఎటువంటి పోలీస్ అనుమతులు తీసుకోకుండా కోడిపందాలు నిర్వహించటం నేరమైతే, ప్రశ్నించిన విలేకరిని చంపేస్తానని బెదిరించడం మహా నేరం అని అన్నారు. ఎంతటి వారినైనా విడిచి పెట్టే ప్రసక్తి లేదని మీడియా ప్రతినిధులకు హామీ ఇచ్చారు. అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

**బెదిరిస్తే నాన్‌బెయిలబుల్ కేసులు**

సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా, ప్రభుత్వం తరఫునుంచి మంచి చెడులను ప్రజలకు చేరవేసే సాధారణంగా మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తుంది. అటువంటి మీడియాకు భారత రాజ్యాంగంలో ప్రముఖ స్థానం కల్పించారు. వారి హక్కుల కోసం ప్రత్యేక సెక్షన్లో చేర్చబడ్డాయి. సెక్షన్ 351 నుంచి 358 వరకు మీడియా ప్రతినిధులపై బెదిరింపులకు పాల్పడితే అనేక శిక్షలు పొందుపరిచారు. ఇవాళ సుప్రీంకోర్టు ఈ తరహా తీర్పులు వెలువరించింది. దీంతోపాటు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం మీడియా స్వేచ్ఛపై ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. ఎవరైనా మీడియా ప్రతినిధులపై బెదిరింపులకు పాల్పడితే నాందేలబుల్ కేసులు పెట్టి 5 సంవత్సరాలు జైలు శిక్ష విధించటం, రూ. 50,000 జరిమానా విధించటం వంటి తీర్పులు హైకోర్టు వెలువరించింది.

**గుంటూరు ఆక్స్ ఫర్డ్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి**

నరసరావుపేటలోని గుంటూరు ఆక్స్ ఫర్డ్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా ప్రెస్ క్లబ్ బుధవారం డిమాండ్ చేసింది. విద్యార్థుల తల్లిదండ్రుల రక్తం జలగల్లా పీల్చి కోట్ల రూపాయలు సంపాదించి గుంటూరు ఆక్సుర్డ్ స్కూల్ యాజమాన్యం రౌడీల్లాగా వ్యవహరిస్తుందని అన్నారు. వివిధ ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

## అంబేద్కర్ స్మృతివనం ప్రారంభం పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్
ఈనెల 19వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం ప్రారంభోత్స వానికి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు. క్రోసూరులోని వైఎస్సార్సీపీ కార్యాలయం లో అంబేద్కర్ స్మృతివనం ప్రారంభం పోస్టర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా శిల్ప ఆవిష్కరణను జరుగుతుందని అన్నారు.

## ముస్లిం పెద్దలతో సమావేశమైన రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
ముస్లిం పెద్దలు అంజుమన్ ఎ ఇస్లామియా కమిటీ అధ్యక్షులు జాన్ పీరా, బషీర్ మేస్త్రి, హుదా సొసైటీ అధ్యక్షులు అబ్బాస్ ఖాన్ , అంజుమన్ ఎ ఇస్లామియా జాయింట్ సెక్రటరీ వేటపాలెం సుభాని తో వైఎస్సార్ సీపీ నియో జకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు బుధవారం సమావేశమ య్యారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై చర్చించారు. ముందుగా మల్లెల రాజేష్‌నాయుడుగారిని పెద్దలు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాస రావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, మైనార్టీసెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, సీనియర్ నాయకులు పంగులూరి వెంగళ రాయుడు, మాజీ కౌన్సిలర్ సాపా సైదావలి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:
స్వామివివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో ఒక అనాధ శవానికి అంత్యక్రియలు జరిపినట్లు ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. దుర్గిమండలంలో మూడు రోజుల క్రితం పోలీస్ వారు కనుగొన్న గుర్తు తెలియని మృత దేహన్ని మాచర్ల మార్చురి లో ఉంచారు. మూడు రోజుల నుండి ఎవరు రాకపోవటంతో పోస్టుమార్టం చేసి అక్కడే ఉంచారు. దుర్గి పోలీస్ వారు, మాచర్ల మునిసిపాలిటీ వారు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మెట్టు గోవిందరెడ్డిని గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు జరుమని కోరగా ఆయన వెంటనే స్పందించి మెట్టు గోవిందరెడ్డి తమ సభ్యులు గంద్రకోట శివ సుందర ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, గాజుల నరసింహారావు తో కలిసి అంత్య క్రియలు జరిపారు.

# ఎస్మా ప్రయోగం జగన్ రెడ్డి అరాచక పాలనకు పరాకాష్ఠ



పెదకూరపాడు, మేజర్‌న్యూస్
పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ విలేకరులతో మా ట్లాడుతూ వైకాపా ప్రభుత్వంతక్షణమే జీవో 2 ఉపస ంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంగ న్వాడీల కన్నీటిలో జగన్ రెడ్డి ప్రభుత్వం కొట్టుకు పోవడం ఖాయం అన్నారు.అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం జగన్ రెడ్డి నిరంకుశ పాలనకు, పెత్తం దారీ పోకడలకు నిదర్శనం. ఎస్మా ప్రయోగిస్తూ సమ్మె నిషేధించడానికి రాష్ట్రమేమైనా జగన్ రెడ్డి జాగీరా? అని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో నిరస నలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందన్నారు. అంగన్వాడీలు సమ్మె చేస్తున్నదే జీతాల పెంపుపై అయినప్పుడు సమ్మె చేసిన కాలానికి వేతనాలు తగ్గించడమేంటి జగన్ రెడ్డీ? అని ఆయన ప్రశ్నిం చారు.అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేరు. జీవోలతో అంగన్వాడీల న్యాయపోరా టాన్ని అడ్డుకో లేరు..అని ఆయన అన్నారు. అంగన్వాడీల పోరా టానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపు తోంది. అని ఆయన చెప్పారు.అంతిమ విజ యం అంగన్వాడీలదే. ఒక్కో అంగన్వాడీ కార్యకర్త అపరకాళిగా మారి జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల దోయటం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ హనుమంతు నాయక్ లక్ష్మీబాయి,రవి, సుబ్బారావు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో అడుదాం ఆంధ్ర: బొల్లా బ్రహ్మానాయుడు





వినుకొండ మేజర్ న్యూస్
నియోజకవర్గంలోని శావల్యాపురం మండల కేంద్రం అయిన శావల్యాపురం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానాయుడు మాట్లాడుతూ, దేశం లోనే మెట్టమెదటి సారి ఆటల పండుగను తీసుకొచ్చిన ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అని తెలిపారు. యువత ఆటల్లో రానించే విధంగా వారికి ప్రభుత్వం తరపున ఇలాంటి పోటీల ద్వారా వారి లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు దోహద పడుతుందని తెలిపారు. ఆటల వలన శరీర వ్యాయామం కలిగి అరోగ్యం మెరుగుపడేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా మట్టిలోని మానిక్యాలను వెలికి తీసి క్రీడల్లో ప్రపంచ స్థాయి కి ఎదిగేందుకు వీలు కలుగుతుందని అన్నారు.కార్యక్రమంలో వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మానాయుడు తో పాటు గా సంభంధిత శాఖ అధికారులు, నియోజక వర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుగాలికాలనీ పట్టణ ఆరోగ్యకేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
పట్టణంలోని సుగాలికాలనీలో నిర్మిత మవుతున్న డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్యకేంద్రం పనులు త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు మునిసిపల్ అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. పట్టణంలోని సాంబశివనగర్ పార్కు ఆవరణలో నిర్మాణం జరుపుకుంటున్న పట్టణ ఆరోగ్యకేంద్రాన్ని మల్లెల రాజేష్‌నాయుడు బుధవారం పరిశీలించారు. తుదిదశలో ఆరోగ్య కేంద్రం పనులు నెమ్మదించిన విషయం తెలుసుకున్న రాజేష్‌నా యుడు మునిసిపల్ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు వేగ వంతం చేయాలని సూచించారు. తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రభు త్వం నుంచి అవ సరమైన నిధులు మంజూరు చేయి స్తానని హామీ ఇచ్చా రు. కార్యక్రమం లో పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, బేరింగ్ మౌలాలి, పంగులూరి వెంగ ళరాయుడు, సాపా సైదావలి, 34, 35 వార్డుల కౌన్సిలర్‌లు కోట్యా నాయక్, రమణీబాయి, ఆయావార్డు ల వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లడి ఆదిబాబు, శౌంరి శ్రీను, మెఘావత్ మంత్రునాయక్, పాతలావత్ నరసింహానాయక్, బాణావత్ వెంక టేశ్వర్లు నాయక్, కవల దినేష్, వెంకట్రావు, మీసాల రవి,హాస్పిటల్‌సిబ్బందిపాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మకంగా ఆరోగ్య సురక్ష: బడేజాని





గురజాల, మేజర్‌న్యూస్
గురజాల పట్టణంలోని మూడవ సచివాలయం పరిధిలోని ఎంపీపీ స్కూల్ నందు పట్టణ ప్రాదిమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నితిన్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గురజాల మున్సిపల్ వైస్ చైర్మన్ బడే జానీ, మున్సిపల్ కమిషనర్ ఏ.శ్రీనువాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడేజానీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంని నిశ్చయ సంకల్పం కృషి చేస్తున్నారని కొనియాడారు. పల్నాడు జిల్లా కు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనియమిని అన్నారు. కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పట్టణంలోని ప్రతి సచివాలయంలో నిర్వహింస్తామని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ నితిన్ మాట్లాడుతూ ఈ వైద్యా శిబిరంలో పట్టణ ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షలు చేశామని, 280 మందికి బిపి షుగర్ పరీక్షలు రక్త పరీక్షలు చేసి ఉచిత మందులు అందజేశామని అన్నారు. అన్ని రకాల వైద్యా సేవలు అందించామని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ 13 వార్డు కౌన్సిలర్ మంచు యశోద అంజిబాబు, మహంకాలి నీలం రాజు, సచివాలయం సిబ్బంది, వాలంటిర్లు,సచివాలయం ఏఎన్ ఎం లు,ఆశా కార్యాకర్తలు , పట్టణ ప్రాదిమిక ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సమస్యల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి అవలంబిస్తోంది



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
గత 30 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ సిబ్బంది తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని శాంతి యుతంగా నిరసన దీక్షలు చేస్తుంటే...ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించగా పోగ వారిపై కక్ష సాధింపు చర్యలో భాగంగా ఎస్మా చట్ట ప్రయోగం చేయటం అత్యంత పాశవిక చర్యయని రైతు సంఘం పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గద్దె చలమయ్య ఘాటు విమర్శలు చేశారు. బుధవారం ఆయన అంగన్వాడీ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంగీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వాలు ఏవైనా ప్రజా సమస్యల పరిష్కరానికి మార్గం చూపుతారు... కానీ ఏపీ ప్రభుత్వం మాత్రం అందుకుభిన్నంగా కక్ష పూరిత ధోరణిని అవలంభించటం దురదృష్టంకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. "నేను ఉన్నాను... నేను విన్నాను" అని అనేక ప్రసంగాలలో ప్రజలకు హామీ ఇస్తున్న ముఖ్య మంత్రి జగన్, ఇప్పుడు అంగన్వాడీ సమస్యలు వినలేదా వినిపించటం లేదా అంటూ ఏద్దేవా వేసారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వాలకు ప్రజలు ఎలాంటి గుణపాఠాలు చెప్పారో గుర్తు పెట్టుకోవాలి అంటూ హెచ్చరించారు. చట్టాలతో అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచాలని చూస్తే ప్రజా ఉప్పెన ముందు ఏ ప్రభుత్వాలు మనగడ ఉన్న దాఖలాలు లేవు అంటూ గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మంకు పట్టు వీడి అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరిం చాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కార్య దర్శి పెండ్యాల మహేష్ , అంగన్వాడీ సంఘం అధ్యక్ష , కార్య దర్శి సుజాత , అహల్య , సెక్టార్ లీడర్లు చామోం దేశ్వరి, ధనలక్ష్మి , దుర్గాభవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు .

## అది మానవుల వేషధారణలో
# నిరసన తెలిపిన పారిశుద్ధ కార్మికులు

పిడుగురాళ్లటౌన్, మేజర్‌న్యూస్:
మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్క రించాలని కోరుతూ రాష్ట్ర పిలుపులో భాగంగా 16వ రోజు పిడుగురాళ్ల పట్టణం లోని హైలాండ్ సెంటర్ నుంచి బ్యాంకు సెంటర్, గంగమ్మ గుడి జానపాడు రోడ్డు వరకు పారిశుద్ధ కార్మికులు ఆకులు కట్టుకొని నిరసన చేస్తూ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న పారిశుద్ధ కార్మికులను ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం బట్టలేకుండా ఆకులు కట్టుకొని చేసే స్థాయికి దిగజా ర్చిందని, ఆయన విమర్శించారు. మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి




ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకో వాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించా లని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఎఫ్.ఆర్.ఎస్ రద్దు చేయాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే చర్చలకు పిలవాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మున్సిపల్ వర్కర్ల సమ్మెకు సంఘీభావం తెలిపిన అంగన్వాడి వర్కర్స్ ఐక్య పోరాటాలు వర్ధిల్లాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నిల బెట్టుకోవాలని, వారు ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు కె.సీతారామయ్య, కొండలు, అంగడి రామారావు, ఉల్లిగడ్ రామారావు, దేవర శ్రీనివాసరావు రామారావు, వెంకటేశ్వర్లు సురేంద్ర సాగర్‌బాబు బ్రహ్మయ్య గంగాధర కంపారి అమ్మ అనంతలక్ష్మి దేవరకొండ లక్ష్మి, వజ్రగిరి మేరీ, యోధుల లక్ష్మి, పున్నమ్మ, గంగమ్మ, భక్తులు అనిల్, శ్యాంకోటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలు తీర్చినయాత్ర ప్రజాసంకల్పయాత్ర: నంబూరు వసంతకుమారి

పెదకూరపాడు మేజర్‌న్యూస్:
ప్రజా సంకల్పయాత్రలో సీఎం వైఎస్ జగన్ చూసిన ప్రజల కష్టాలే రాష్ట్రంలో సుభిక్ష పాలనకు కారణమయ్యాయని పెదకూరపాడు శాసనసభ్యులు నంబరు శంకరరావు సతీమణి నంబూరు వసంతకుమారి అన్నారు. ప్రజాసంకల్ప యాత్ర పూర్తి అయి ఐదేళ్లైన సందర్భంగా క్రోసూరులోని వైఎస్సార్సీపీ కార్యాలయం లో కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నంబూరు వసంతకుమారి మాట్లాడుతూ ఎన్నో కష్టాలకోర్చి ప్రజల కష్టాలు తీర్చేందుకు జగన్ ప్రజా



సంకల్ప యాత్ర చేపట్టారన్నారు. ప్రతి పేదవాడికి న్యాయం జరగాలన్న తండ్రి ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు జనంలోకి వచ్చి వారి కష్టాలు తెలుసుకున్నారన్నారు. యాత్రలో అన్ని వర్గాల ప్రజలను కలిసి.. వారి కష్టాలు కన్నీళ్లు తెలుసుకొని.. ముఖ్యమంత్రి అయిన వెంటనే వాటిని తీర్చేందుకు నడుం కట్టారన్నారు. నవరత్నాలు పథకాలతో ప్రజల కష్టాలు దూరం చేశారన్నారు. కులం, మతం, పార్టీలు చూడకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించారన్నారు. కష్టాలు తెలిసిన వ్యక్తి నాయకుడు అయితే ఎంత మంచి జరుగుతుందో సీఎం వైఎస్ జగన్ పాలన చూస్తే అర్థమవుతోందన్నారు. సీఎం జగన్ ఆలోచనలను ఆచరణలో పెడుతూ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కూడా ప్రజలకు మంచి చేస్తున్నారన్నారు. అలాంటి నాయకులకు ప్రజలు అండగా ఉండి మళ్లీ గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 312 మందికి వైద్య సేవలు

పిడుగురాళ్ల, మేజర్‌న్యూస్
జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 312 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు వైద్యులు పి. అనిల్ కుమార్ తెలిపారు. ఎల్‌ఐసి కృష్ణారావు బజార్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పి.డబ్ల్యు.డి కాలనీలో గల 8 వ సచివాలయం పరిధిలో బుధవారం ఉదయం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 312 మంది రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వైద్య శిబిరంలో భాగంగా నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో 70 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయగా 23 మందికి కళ్ళజోళ్ల కొరకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరందరికీ ఉచితంగా కళ్ళజోళ్లను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు అనిల్ కుమార్‌తో పాటు నరములు ఎముకలు వైద్యులు క్రాంతి కుమార్, చెవి ముక్కు గొంతు వైద్యులు, మున్సిపల్ కమిషనర్ ఏ.వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, పట్టణ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల విధులపై అవగాహన కార్యక్రమం



పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్
జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి( ఐపీఎస్) ఆదేశాల మేరకు గురజాల డీఎస్పీ ఎ.పల్లపురాజు ఆధ్వర్యంలో పట్టణంలోని కేయం కన్వెన్షన్ హాల్లో గురజాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అండ్ ఎలక్షన్ ప్రాసెస్-2024 అనే అంశం మీద వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది.ఈ వర్క్ షాప్ నందు త్వరలో జరగబోయే ఎన్నికల్లో పోలీసు అధికారుల నిర్వర్తించవలసిన విధులు,ఎన్నికల ముందు ఎలాంటి విధులు ఉంటాయి, ఎలక్షన్ సమయంలో ఎలాంటి విధులు నిర్వర్తించాలి, ఎన్నికలు అయిపోయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌ల భద్రత, ప్రచార సమయంలో అభ్యర్థులు పాటించవలసిన నియమ నిబంధనలు,ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఏర్పాటు చేయవలసిన భద్రత మరియు ఫ్లైయింగ్ స్క్వాడ్,స్టాటిక్ సర్వెంట్స్ టీమ్స్, ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేయవలసిన ఇన్నర్ అండ్ ఔటర్ చెక్ పోస్టుఇలా అన్ని అంశాలమీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో గురజాల డిఎస్పి ఏ పల్లపురాజు, బగ్గీ నరసింహారావు ఎంఎ, ఎల్ఎల్బి అడిషనల్ ఏపీపీ, సత్తెనపల్లి, ఏపీపీ మాజీ ఏజీపీ, పిడుగురాళ్ల సిఐ ఆంజనేయులు,దాచేపల్లి సిఐ సురేంద్రబాబు,మాచర్ల టౌన్ సిఐ శరత్ బాబు, మాచర్ల రూరల్ సీఐ షమీముల్లా,గురజాల పట్టణ సీఐ బాలకృష్ణ,కారంపూడి సిఐ జయకుమార్ మరియు సబ్ డివిజన్ పరిధిలోని అందరూ ఎస్సైలు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం




రెంటచింతల మేజర్‌న్యూస్
ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మొక్కుబడిగా సాగింది. సమావేశంలో గ్రామాల్లోని సమస్యలు, అభివృద్ధిపై చర్చించే అవకాశమున్నా తూతూ మంత్రంగా నిర్వ హించి అధికారులు చేతులు దులుపుకున్నారు. ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పలు శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సభ్యులు ఎవరూ తమ గ్రామాల్లో నెలకొన్న సమస్య లను సభ దృష్టికి తీసుకురాలేదు. ఎంపీపీ చౌడేశ్వరి మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమ న్వయంతో పనిచేసి,గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మండలం సర్వతోముఖా భివృద్ధికి పార్టీలకు, రాజకీయాలకతీతంగా అధికా రులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేద్దా మని పేర్కొన్నారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, ఎంపీడీవో మహాలక్ష్మి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కొత్త పెన్షన్లు పంపిణీ



దుర్గి మేజర్‌న్యూస్
దుర్గి మండలలోని పోలేపల్లి సచివాలయం పరిధిలో నూతనం గా మంజూరైన 28 పెన్షన్లు గ్రామ సర్పంచ్ దేశం శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు గౌరి వెంకటరెడ్డి, మార్తల వెంకటరెడ్డి చేతుల మీదుగాపంపిణీ చేసినట్లు వెల్ఫేర్ సెక్రెటరీ పాదం విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ పోలేపల్లి సచివాలయ పరిధిలో మొత్తం 769 వివిధ రకాల పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాగులూరి మరియదాసు, వాలంటీర్స్ జీవన్ రెడ్డి, రాజరెడ్డి, శివ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్
తమ డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీలు చేస్తున్న సమ్మె మాచర్ల పట్టణంలో బుధవారం కొనసాగింది. తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తాము సమ్మె విరమించమని కుండలు బద్దలు కొట్టి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమ్మె శిబిరంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఉషారాణి, ఇందిర, కాకర్ల పద్మావతి, శాంతలత, కోటేశ్వరి, సుందరలీల, శారద, దుర్గా శివలక్ష్మి, రుక్మిణి, జయ లక్ష్మీ, శివపార్వతీ, లీలావతి, వెంకటరమణ, సైదమ్మ, చిలకమ్మ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్
మండల పరిషత్ ఆధ్వర్యంలో ఆడుదామా ఆంధ్ర అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలకల్లు మరియు పందిటివారిపాలెం గ్రామాలకు చెందిన రెండు జట్ల మధ్య క్రికెట్ పోటీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముడేల వెంకటేశ్వర రెడ్డి,డిఎల్ డీఓ గఫూర్ నాయక్ ఎంపీడీఓ కాశయ్య,పంచాయతీ సెక్రెటరీ రవీంద్రారెడ్డి,పందిటి వారిపాలెం జానపాడు సెక్రటరీ నాయక్,మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు ఏపీటీఎఫ్ సంఘీభావం



వినుకొండ, మేజర్‌న్యూస్
పట్టణంలోని రోడ్ లోని అంగనవాడి సమ్మె 30వ రోజుకు చేరింది . సమ్మెకు ఏపీటీఎఫ్ టీచర్స్ వచ్చి సమ్మెకు సంఘీభావం తెలియజేశారు ఈరోజు విధులలో జాయిన్ అయినా అంగనవాడి కార్యకర్తలకు షోకాస్ నోటీసులు ఇవ్వడం జరిగింది .కొంతమందికి వచ్చాయి ఇంకా అందరికీ రాలేదు. వచ్చిన షోకాస్ నోటీసులకు భయపడవలసిన అవసరం లేదు అని మనం సమ్మెలోకి ఎందుకు వచ్చాము ప్రభుత్వానికి తెలియదా అయినా ఎస్మా తీసుకువచ్చిన తర్వాత మళ్లీ సోకాస్ నోటీసులు ఇవ్వడం ఆసియాస్పందం అని భక్తుల అభిప్రాయపడ్డారు %ఝాఖీ% టీచర్స్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఉద్యోగులు అందర్నీ భయపెట్టి విధుల్లో చేర్చాలి అనుకోవడం అధికారుల చేత భయపెట్టించడం ఇవన్నీ అంగన్వాడీలు పరిగణములోకి తీసుకోనక్కరలేదు అని తెలియజేశారు అంగనవాడి జిల్లా కోశాధికారి ఏ ఎల్ ప్రసన్న మాట్లాడుతూ సోకజ్ లకు ఎవరూ భయపడవద్దని అందరికీ సమాధానం రాసి ఇవ్వవచ్చునని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గంగినేని ఫౌండేషన్ చైర్మన్ గంగినేని రాఘవ ఏపీటీఎఫ్ టీచర్స్ వి చంద్రమౌళి ఎస్ మూర్తి బీ వి నాగేశ్వరరావు టి శ్రీనివాసరావు ఎస్కే షరీఫ్ గురు బాబు సిఐటియు జిల్లా అధ్యక్షులు హనుమంత రెడ్డి శివరామకృష్ణ ఆంజనేయులు అంగనవాడి జిల్లా కోశాధికారి లక్ష్మీ ప్రసన్న సెక్టార్ లీడర్స్ డి బీబులు నిర్మల సిహెచ్ గాయత్రి పి ఉమా శంకరి ఎన్ కృష్ణకుమారి జై సూర్య శ్రీదేవి హరిత అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## కార్యకర్తల మృతికి మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి నివాళులు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్
నియోజకవర్గంలోని పెద్దకూరపాడు మండలంలో తెదేపా కార్యకర్తల మృతికి మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. పెదకూరపాడు మండలం లింగగుంట్ల గ్రామంలో సారేకుక్క జ్యోతి మరణించిగా వారి నివాసానికి వెళ్లి వారి భౌతికయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెదకూరపాడు మండలం హుస్సేన్ నగరం గ్రామంలో వసంత రామ తులసీమ్మ మరణించిగా వారి వెళ్లి వారి భౌతికయానికి నివాళులు అర్పించారు. పెదకూరపాడు మండలం హుస్సేన్ నగరం గ్రామంలో వసంత రామ తులసీమ్మ గారు మరణించిగా వారి వెళ్లి వారి భౌతికయానికి నివాళులు అర్పించారు. పెదకూరపాడు మండలం కంభపాడు గ్రామంలో కొండ్రు వెంకయమ్మ పెదకర్మ కార్యక్రమం సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రం పటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి తెదేపా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడాకారుడు అబ్దుల్లాకు కృష్ణవేణి జూనియర్ కళాశాల చేయూత

వినుకొండ మేజర్‌న్యూస్
పట్టణానికి చెందిన జాతీయ క్రీడాకారుడు షేక్ అబ్దుల్లా గత 10 సంవత్సరాలుగా భారత దేశంలో పరుగు పందెం పోటీలు ఎక్కడ జరిగినా ఆయా పోటీలలో పాల్గొనడం గోల్డ్, సిల్వర్ మెడల్స్ తో పాటు మరెన్నో బహుమతులు సర్టిఫికెట్లు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా వినుకొండ ఖ్యాతిని దశదిశల ప్రతి ఒక్కరికీ తెలియజేసిన క్రీడాకారుడు. 2024 ప్యారిస్ ఒలంపిక్స్ లో ఆడాలన్నదే అబ్దుల్లా ఏకైక లక్ష్యం నిరుపేద కుటుంబానికి చెందిన



అబ్దుల్లాకు సరైన పోషక ఆహారం లేక రన్నింగ్ శిక్షణకు సంబంధించిన సరైన కిట్లు, మెరుగైన శిక్ష అందించే కోచ్ ల తర్ఫీదు లేక పై స్థాయికి వెళ్లలేకపోతున్నాడు. ఇప్పటివరకు అనేక రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ఎన్నో పతకాలను సొంతం చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో పట్టణానికి చెందిన కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థినీలు, విద్యార్థులు యాజమాన్యం అబ్దుల్లాకు చేయూత నందిస్తూ నగదు ప్రోత్సాహం అందజేశారు. కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ నిరుపేద క్రీడాకారుడు అబ్దుల్లాను తమవంతుగా అందజేసిన నగదు అతని లక్ష్యసాధనకు కొంత మేర మాత్రమే తోడు అవుతుందని భావిస్తున్నాం. ఇదేవిధంగా మరింత మంది దాతలు అతనికి సహకారం అందిస్తే వినుకొండ పట్టణానికి చెందిన వ్యక్తి అంతర్జాతీయ క్రీడాకారుడిగా ఎదిగి జన్మభూమికి పేరు ప్రఖ్యాతలు తెస్తాడని భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ బి లింగారావు, బి. మల్లికార్జునరావు, ప్రిన్సిపల్ ఎం. వి. ఆంజనేయులు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 512 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్
పల్నాడు అభివృద్ధి సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నలబోతుల శ్రీనివాసరావు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ జీవో నెంబర్ 512 ను ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. ప్రజలకు భూమిపై హక్కును నిర్వీర్యం చేసే ప్రక్రియ మంచిది కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం 4.0. నెం



బరు 512 వలన ప్రజలు తమ స్థిరాస్తులపై హక్కును కోల్పోతార న్నారు. ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమన్నారు. ఈ చట్టం రద్దు చేయాలని న్యాయవాదులు చేస్తున్న ఆందోళనలను గమనించాలనీ ప్రభుత్వాన్ని కోరారు. అధికార, అంగ,ధన బలం ఉన్న వ్యక్తులు అమాయకుల ఆస్తులను అక్రమంగా కాజేసే అవకాశం ఉందన్నారు. రెవిన్యూ అధికారుల్ని సైతం బడాబాబులు తమకు అనుకూలంగా మార్చుకుని అమాయకుల భూములు,స్థలాలు కాజేసేందుకు జీవో నెంబర్ 512. ఉపయోగ పడుతుందన్నారు. ఇప్పటికే భూతగాదాల కేసులు కోర్టులలో లక్షల్లో ఉన్నాయన్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే నష్టపోయే ది ఆంధ్రరాష్ట్ర ప్రజానీకం, అక్రమంగా, అన్యాయంగా రెవిన్యు రికార్డులు తయారు చేయించుకునే అవకాశం కబ్జా దారులకు వస్తుందన్నారు.

## 30 వ రోజు అంగన్వాడీల సమ్మె

పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్
జనవరి 10 ం అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సుదీర్ఘ నిరసన చేస్తూ తమ డిమాండ్‌లపై గట్టిగా పోరాడుతున్నారు. వేతనాల పెంపు, పెన్షన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్‌లు కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు గత 30 రోజులుగా సమ్మెలో పాల్గొంటున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పిడుగురాళ్ల లోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద బుధవారం 30 వ రోజు నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. గత 30 రోజులుగా సమ్మె చేస్తున్నా అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పై నిత్యావసర సేవల నిర్వహణ చట్టం (ఎస్మా)ను ప్రయోగించి, రాష్ట్రవ్యాప్తంగా తమ నిరసనను అడ్డుకునేందుకు పోలీసు బలగాలను



ఉపయోగించిలాని, రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి వచ్చిన తర్వాత మా జీతాలు, రిటైర్‌మెంట్, పెన్షన్ బెనిఫిట్స్ పెంచుతామని, మా ఇతర డిమాండ్‌లను నెరవేరుస్తామని హామీ ఇచ్చి మరిచారు. ఆయన ఇచ్చిన హామీని గుర్తు చేసి నిలబెట్టుకోవాలని మాత్రమే మేము డిమాండ్ చేస్తున్నాం, తమ సమస్యలపై ప్రభుత్వం మౌనంగా ఉండటాన్ని ప్రశ్నించిన నిరసనకారులలో ఒకరు అన్నారు. బుధవారం సి.ఐ.టి.యు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న పోరాటమే సుదీర్ఘమైన పోరాటమన్నారు. గత 30 రోజులుగా పిడుగురాళ్ల, మాచవరం మండలాల నుండి టీచర్లు 183 మంది, ఆయాలు 183 మంది మొత్తం 356 మంది పిడుగురాళ్ల, నరసరావుపేట లో సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. తమపై పోలీసులను ప్రయోగించే ప్రయత్నాన్ని ఖండిస్తూ.. శాంతియుతంగా ధర్నా చేస్తున్న కార్మికులను ప్రభుత్వం రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని, అయినా మేము శాంతియుతంగా నిరసన తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఖుదా జోష్ బి , ఆషా, ముంతాజ్, శాంత మణి, హజర, సామ్రాజ్యం, సుజాత, రామలక్ష్మి, షపియా, నాగేంద్రం, సుజాత అంగన్వాడీలు పాల్గొన్నారు.

## శారీరిక, మానసిక ఎదుగుదలకు క్రీడలు దోహదం



చిలకలూరిపేట, మేజర్ న్యూస్
శారీరకంగా – మానసికంగా పిల్లలు ఎదగడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, పట్టణ ఎస్.ఐ. ఎల్. లోకేశ్వర్రావు అన్నారు. బుధవారం, సెయింట్ చార్లెస్ పాఠశాల నందు 57వ స్పోర్ట్స్ ఈవెంట్స్ కు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి, శాంతికపోతాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి మరొక ముఖ్య అతిథిగా, ఫాదర్ జే. రవి లుకాస్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు వ్యాయామం తప్పనిసరి అని, వ్యాయామం చేయడం ద్వారా ఎలాంటి అనారోగ్య సమస్యలు మనదరికు చేరవని అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్.సుందరి అధ్యక్షత వహించారు. తదనంతరం పట్టణ ఎస్సై ఎల్. లోకేశ్వరరావు మాట్లాడుతూ, క్రీడలను ప్రోత్సహించటం ఒక మంచి పరిణామం అని, యాజమాన్యాన్ని అలాగే తల్లిదండ్రులను ఉద్దేశించి అన్నారు. బ్లూ, ఎరుపు, పసుపు, ఆకుపచ్చ విద్యార్థుల సమూహాలు ఎంతగానో అలరించాయి. తదనంతరం విద్యార్థుల స్పోర్ట్స్ ఈవెంట్సులో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు- విద్యార్థులు కలిసి తయారుచేసిన స్టాల్స్ ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ మేరీ. విమల, అంతోనమ్మ, పి ఈ టి లు శేఖర్, ఆనంద్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ వజ్రోత్సవ వేడుకలు జయప్రదం చేయాలి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్
రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వజ్రోత్సవ వేడుకలు ఈ నెల 12, 13తేదీలలో కర్నూలు లో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఈ రోజు చిలకలూరిపేట పట్టణంలో ఎస్టీ యూ ప్రాంతీయ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేసి ఆహ్వాన పత్రిక ఆవిష్క రించడం జరిగింది. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కే.కోటేశ్వరరావు మాట్లాడుతూ 75వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా జరుగుతున్న వజ్రోత్సవల్లో చిలకలూరిపేట ప్రాంతం నుండి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఉపాధ్యాయుల కొసం సంఘం స్థాపించి అనేక ఉద్యమాలు పోరాటాలు చేసిన ఏకైక సంఘం అని అన్నారు. పాఠశాలల పరిరక్షణే ధ్యేయం గా ఎస్టీయూ పనిచేస్తుందని అన్నారు. ఉపాధ్యాయ సమస్యల కోసంనిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రోజు ఉపాధ్యాయులు పొందుతున్న సౌలభ్యాలు అన్ని ఎస్టీయూ లోనిఎందరో ఉపాధ్యాయుల త్యాగాల వల్ల సాధించామని అన్నారు. ఐక్య ఉద్యమాలకు సారథ్యం వహించిన సంఘం . ఫ్యాప్టో ఏర్పాటు. జే ఏ సి ఏర్పాటు ముఖ్య భూమిక పోషించిన సంఘం ఎస్టీయూ అని అన్నారు. సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో శాశ్వత సభ్యత్వం కలిగిన సంఘం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అని అన్నారు. జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు కార్యదర్శి షేక్ జమీర్ బాషా. సీనియర్ నాయకులు చావలి. మల్లేశ్వర రావు మండల ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి యన్ .కాలేషా పాల్గొని ప్రసంగించారు.

## ప్రతి మనిషి క్షమా గుణం కలిగి ఉండాలి

- ఫాదర్ మోపూరి రాయపరెడ్డి
- ఘనంగా గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు
- ముఖ్య అతిథులుగా హాజరైన బిషప్ గాలిబాలి, భాగ్యయ్య



దుర్గి, మేజర్‌న్యూస్:

ప్రపంచ మానవాళి ప్రేమ, దయ, శాంతి కలిగి ఉండాలని బిషప్ గాలి బాలి, ఫాదర్ చిన్నాబత్తిని భాగ్యయ్య అన్నారు. బుధవారం దుర్గి మండలంలోని ఆత్మకూరు సెయింట్ మార్టిన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో రెవరెండ్ ఫాదర్ మోపురి రాయపరెడ్డి గోల్డెన్ జూబ్లీ ఉత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఫాదర్ రాయపరెడ్డి, ఉపాధ్యాయుడిగా, దైవ గురువుగా తన జీవిత కాలాన్ని దైవ సన్నిధిలో గడిపి ఎన్నో వేలమంది విద్యార్థులను దైవ సహాయకులను, దైవ గురువులను తీర్చి దిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. పల్నాటి ప్రాంతంలోని మారుమూల ఆత్మకూరు గ్రామంలో పేద కుటుంబం లో జన్మించి చిన్నతనములోనే ఎన్నో కష్టాలను ఎదుర్కొని సమాజానికి తనదైన సేవను అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఫాదర్ రాయపరెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి క్షమా గుణాన్ని కలిగి ఉండాలని, అప్పుడే భగవంతుడు మనం చేసే తప్పులను కూడా క్షమిస్తాడని అన్నారు. పేద ప్రజలకు అన్నార్తులకు చేతనైన సహాయాన్ని చేయటమే దైవ కార్యక్రమమని పేర్కొన్నారు. దేవుని సేవలో 50 సంవత్సరాలు పూర్తి అయిందంటే మీ అందరి ఆదరాభిమానాలు దేవుని పట్ల తనకున్న విశ్వాసమని అన్నారు .ఆత్మకూరు, రాయవరం, మాచర్ల, రెంటచింతల, నరసరావుపేట తదితర ప్రాంతాలలో గురువుగా సేవలు అందిస్తూ పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారని పలువురు మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి 50 మందికి పైగా గురువులు హాజరై రాయపరెడ్డి చేసిన సేవలను గుర్తుచేస్తూ తమ అనుభవాలను పంచుకున్నారు. పూర్వ ప్రస్తుత ఉపాధ్యాయులు, అలనాటి శిష్యులు ,ఉత్సవాల్లో పాల్గొని ఫాదర్ రాయపరెడ్డికి అభినందనలు తెలియజేశారు. మదర్ తెరిసా సేవా సమితి సభ్యులు ఫాదర్ రాయపరెడ్డి నీ శాలువతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రత్యేక గీతాలను ఆలపించి హాజరైన ప్రజలకు దీవెనలు అందించారు. సెయింట్ మార్టిన్ స్కూల్ విద్యార్థులు నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఫాదర్‌లు పి.రత్నబాబు, మాలపాటి ఫాతిమా మర్రెడ్డి, మదర్ తెరిసా సేవా సమితి అధ్యక్షులు, హెచ్ఎం గాదె కిరీటిరెడ్డి, సభ్యులు మోర భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ బొబ్బ నాగిరెడ్డి, జక్కిరెడ్డి మరి రెడ్డి, అడ్వకేట్ చిలమకూరి నాగిరెడ్డి, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ కసిరెడ్డి శాంతిరెడ్డి, తుమ్మ మర్రెడ్డి, జక్కిరెడ్డి చిన్నపురెడ్డి, తుమ్మ ఆంథోని రెడ్డి, దుగ్గంపూడి సౌరెడ్డి, బిర్లా రాయపురెడ్డి, హెచ్ఎం సిస్టర్ రేణుక, పలువురు పాల్గొన్నారు.

## చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



మాచవరం మేజర్‌న్యూస్

మాచవరం మండలంలో చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్ ఆవరణలో మండలస్థాయి సంక్రాంతి ముగ్గుల పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి కాన్సెప్ట్ వైజ్‌గా ట్రస్ట్ యాజమాన్యం ముగ్గుల పోటీలను నిర్వహించారు. మొదటి బహుమతిగా ఫ్రిడ్జ్, రెండవ బహుమతిగా ఎల్ఈడి టీవి, మూడవ బహుమతిగా మిక్సర్ గ్రేయిండర్‌తో పాటు ఐదుగురు మహిళలకు కన్సోలేషన్ బహుమతులు కింద 5 చీరలను పల్నాడు హాస్పిటల్స్ అధినేత డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ రమ్యహారిక దంపతులు విజేతలకు అందించారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి గిఫ్ట్‌బాక్స్‌లను మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో మాచవరం సర్పంచ్ రాగిడి నాగమణి నరేష్,పుసులూరి శ్రీనివాసరావు, నవీన్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## 'కన్నా'కు ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు..!!

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:

రానున్న ఎన్నికల్లో సత్తెనపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కన్నా లక్ష్మీనారాయణ ను నిర్ణయిస్తూ..పార్టీ అధిష్టానం బుధవారం ప్రకటించింది. పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చన్నాయుడు తోపాటు కన్నా లక్ష్మీనారాయణ, పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచనల మేరకు సత్తెనపల్లి శాసనసభ అభ్యర్థిగా కన్నా లక్ష్మీనారాయణ రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తారని అచ్చం నాయుడు ప్రకటించారు. దీంతో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పట్టణంలో సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల నుంచి వందలాది మంది కార్యకర్తలు పట్టణానికి చేరుకొని, నందిగం అడ్డరోడ్డు నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ "కన్నా" క్యాంపు కార్యాలయం వరకు కొనసాగింది.



గుంటూరు- సత్తెనపల్లి హైవే మార్గంలోని నందిగం అడ్డరోడ్డు వద్ద క్రేన్ సాయంతో గజమాలను కన్నా లక్ష్మీనారాయణకు అభిమానులు వేశారు. ద్విచక్ర వాహనాలతో కార్యకర్తలు "జై కన్నా... జై జై కన్నా..." అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఈ వాహన శ్రేణి "కన్నా" క్యాంపు కార్యాలయం వరకు కొనసాగింది. ప్రచార వాహనంపై కన్నా లక్ష్మీనారాయణ తో పాటు స్థానిక నేతలు ఉన్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం ఇచ్చిన నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, అచ్చం నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. అంతే కాకుండా ర్యాలీని పూర్తి విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకులకు, అభిమానులకు నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎల్లినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, భీమినేని వందనాదేవి, జిల్లా నాయకులు పూజల చిన్న వెంకట కోటయ్య, ఆళ్ళ సాంబయ్య, ఆతుకూరి నాగేశ్వరరావు, సర్వేపల్లి సీతారామాంజనేయులు, దరువూరి నాగేశ్వరరావు, రాంబో బు డే, చెరుకూరి వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, పల్లపాటి పెద్దిరాజు, నాయకులు అంకాళ్ళ ప్రభుదాసు, పచ్చల నాగేశ్వరరావు, ముత్తినేని నరేంద్ర కుమార్, ఎల్లినేడి లక్ష్మీ తులసి శ్రీనివాసరావు, నూర్ భాషా జానీ బాబు, కొండలు, తోట అంబిక, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో ఆడుదాం-ఆంధ్రా



నరసరావుపేట మేజర్ న్యూస్

నరసరావుపేటలో లింగంగుంట జడ్పీ హైస్కూల్లో ఆడుదాం-ఆంధ్రా క్రీడా కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నరసరావు పేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయిలో వివిధ నైపుణ్యాలు కలిగిన వారిని ఎంపిక చేసి వారిని మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి వరకు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్రికెట్, కోకో, వాలీబాల్, కబ్బడ్డి & బ్యాట్మిటన్ ఆటలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ ఆటలో పాల్గొనేందుకు ఉత్సాహాన్ని చూపిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు



ఎండిఓ, పాఠశాల ప్రిన్సిపల్ పిడి, వివిధ శాఖల కార్పొరేషన్ ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, మండల కన్వీనర్లు, మండలంలోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## పులి సంచరిస్తుందంటూ గ్రామాల్లో అప్రమత్తం

విజయపురిసౌత్, మేజర్‌న్యూస్

మాచర్ల మండలం అనుపు-కొప్పునూరు పరిధి లోని మేడిశెల ప్రాంతంలో పెద్ద పులి సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు బుధవారం గుర్తించారు. దీనితో కొప్పునూరు, చింతల తండా, అచ్చమ్మ కుంట గ్రామాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని చాటింపు వేశారు.పొలాలకు వెళ్లే రైతులు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. అచ్చమ్మ కుంట గ్రామ పొలాల్లో పులి అడుగు జాడలు గుర్తించి అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చిన గ్రామస్తులు, అడుగు జాడలను బట్టి పెద్ద పులి సంచరిస్తుంది అని తెలిపిన అధికారులు, పులి సంచారాన్ని తెలుసు కునేందుకు కెమెరాలు ఏర్పాటు చేస్తున్న అటవీ శాఖ అధికారులు ,గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన అటవీ శాఖ అధికారులు.





## ఘోర రోడ్డు ప్రమాదంలతో మహిళ మృతి

విజయపురి సౌత్, మేజర్‌న్యూస్



మాచర్ల మండలంలోని భైరవునిపాడు గ్రామ సమీపంలో రాధాస్వామి సత్సంగ్ బ్యాస్ ఆశ్రమం వద్దగల నర్సరీ దగ్గర రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి ఈ ప్రమాదంలో మాచర్ల పట్టణానికి చెందిన వడ్డెర కులస్తులు భక్తుల శివ పార్వతి భర్త బాలకృష్ణ 23 సంవత్సరాలు ఆమె అక్కడికక్కడే మృతి చెందారు మిగతా వారికి గాయాలవుగా మాచర్ల ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

## ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తెచ్చేందుకే ఆడుదాం ఆంధ్ర



నాదెండ్ల, మేజర్‌న్యూస్

గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించడానికి... క్రీడా ప్రతిభ ఉన్న మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి వారికి సరైన గుర్తింపు అందజేయడానికి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం దోహదపడుతోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పేర్కొన్నారు. నాదెండ్ల మండలంలోని చిరుమామిళ్ల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం ఆడుదాం ఆంధ్ర మండలస్థాయి పోటీలను మల్లెల రాజేష్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ క్రీడాకారులకు సరైన గుర్తింపు ఇవ్వగలిగితే మరింత మంది ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారన్నారు. గ్రామ స్థాయి నుంచి మన పిల్లలు పెద్ద సంఖ్యలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే అవకాశం వస్తుందని నమ్మిన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ప్రధానంగా 5క్రీడలు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ,ఖోఖో, బాడ్మింటన్‌లను ప్రోత్సహించడమే కాకుండా గ్రామస్థాయి నుంచి మొదలుపెట్టి రాష్ట్రస్థాయి వరకు నిర్వహించి.. గుర్తించిన ప్రతిభగల క్రీడాకారులను మరలా ప్రోత్సహించే వరకు జగనన్న అడుగులు వేస్తున్నారని వివరించారు. ముందుగా మల్లెల రాజేష్‌నాయుడు క్రీడాకారులను పరిచయం చేసుకుని కొద్దిసేపు క్రీడాకారులతో కలసి వాలీబాల్, క్రికెట్ ఆడారు. క్రీడాకారులకు కిట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తలతోటి రాణి రత్తయ్య, జడ్పిటిసి కాట్రగడ్డ మస్తాన్ రావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, బేరింగ్ మౌలాలి, పంగులూరి వెంగళరాయుడు, ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్, ఎంఈవో ఆంజనేయులు, నాదెండ్ల సొసైటీ ఛైర్మన్ కురుకుంట్ల వెంకటరెడ్డి, గణపవరం సొసైటీ అధ్యక్షులు మంగు ఏడుకొండలు, మండల జేసీఎస్ కన్వీనర్ అల్లడి రవికుమార్, బొల్లయ్య, లూర్ధురెడ్డి, బత్తుల సీతారామిరెడ్డి, చేరెడ్డి వెంకటరెడ్డి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు గుంజి బాజి పాల్గొన్నారు.

**మాచవరంలో...**



మండల పరిషత్ వారు ఆధ్వర్యంలో ఆడదాం ఆంధ్ర ప్రోగ్రాం నిర్వహించారు. మాచవరం,పిల్లుట్ల గ్రామంలో, వాలీబాల్, కబడి, కోకో ఆటలో నిర్వహించారు. ఈ కార్యక్రానికి విభాగంగా ముఖ్య అతిథి ఎంపీపీ దార్ల లక్ష్మీ అమ్ములు ఎంపీపీ టు పెద్ద సైదా మల్ల కన్వీనర్ సింగరయ్య జడ్పిటి శివ యాదవ్ మండల ఎంపీడీవో వరప్రసాద్ జిలుగు నరసింహారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. మండల పంచాయత్ సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

**మాచర్ల టౌన్‌లో...**



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలను మాచర్ల మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ రమణ బాబు మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభను గుర్తించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టిందని, క్రీడాకారులకు ఇది ఓ చక్కని అవకాశం అని తెలియజేశారు. కార్యక్రమంలో డి ఎల్ డి ఓ గబ్రు నాయక్ ఎంపీడీవో సరోజినీదేవి, వైసీపీ నాయకులు బూడిద శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాం: ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి





గురజాల, మేజర్ న్యూస్ : ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చి ప్రజల వద్దకు వెళ్తున్నాం.... అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించాం. అనిగురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి అన్నారు. మండలంలోని పాత అంబపురం గ్రామంలో బుధ వారం సాయంత్రం గడపగడపకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయం ప్రారంభించారు. అలాగే రెండు కోట్ల రూపాయలు విలువగల సిమెంట్ రోడ్లకు, బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపనలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నాలుగున్నరా సంవత్సరాల కాలంలో నెరవేర్చాం... కరోనా విపత్కర సమయంలోను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల దగ్గరకు వెళుతూ అన్ని సౌకర్యాలు కల్పించాం... మాయమాటలు చెప్పే తెలుగుదేశం పార్టీకి... అభివృద్ధి గురించి ఏం తెలుసు అని ఆయన విమర్శించారు. ఒక్క పాత అంబాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ హయాంలో డ్వాక్రా రుణమాఫీ చేస్తామని మహిళలను మోసం చేసిన చంద్రబాబు ఎక్కడ...? డ్వాక్రా ఆసరా కింద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 93 లక్షల రూపాయలు మాఫీ చేశామని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జనరంజక పాలనా అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాశం హనీమి రెడ్డి,మండల కన్వీనర్ సిద్ధడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ), కొమ్మినేని బుజ్జి, జడ్పిటిసి అరికట్ల శ్రీనివాస్‌రెడ్డి, కలకండ ఆంధ్రయ్య పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి గుడిపై జగన్‌రెడ్డి బొమ్మ పెట్టటం సరికాదు





నరసరావుపేట మేజర్‌న్యూస్:

వైసీపీ నాయకుల ప్రచార భూతం పవిత్రమైన దేవుడి గుడులను సైతం వదలడం లేదు. నరసరావుపేట పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న ప్రసన్న ఆంజనేయ స్వామి గుడి పై మా నమ్మకం నువ్వే జగన్ అనే ఫ్లెక్సీ ఏర్పాటుపై నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు అరవింద బాబు స్పందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ రెడ్డి వైసీపీ గుండాలను కాపాడే పెద్ద గుండా అని అందుకే వైసిపి గుండాలు మా నమ్మకం నువ్వే జగన్ అంటున్నారన్నారు.గుండాల నమ్మకాన్ని ఆంజనేయస్వామి గుడిపై ఫ్లెక్సీ రూపంలో ప్రదర్శించడం పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.జగన్ రెడ్డి ఆంధ్ర ప్రజలు నమ్మకం కాదని ఆంధ్ర ప్రజల పాలిట దరిద్రమని దుయ్యబట్టారు. పవిత్రమైన ఆంజనేయస్వామి దేవాలయం పై దుర్మార్గుడైన జగన్‌రెడ్డి బొమ్మ పెట్టడం దేనికి సంకేతమని చదలవాడ ప్రశ్నించారు. వైసీపీ ప్రచార పిచ్చి తారా స్థాయికి చేరిందని వైసిపి గుండాలకు జగన్ భగవంతుడు అయితే వారు సంపాదించిన పాపిష్టి సొమ్ముతో గుడి కట్టుకుని పూజించుకోవాలి కానీ ప్రజలు పూజించే దేవుని గుడి పై జగన్ బొమ్మలు పెట్టడం రాక్షస రాజకీయాలకు నిదర్శనమన్నారు. దేవాలయం పై జగన్ బొమ్మను వెంటనే తొలగించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటా యని హెచ్చరించారు.వైసీపీ నాయకుల ప్రచార పిచ్చిని ప్రజలు గమనిస్తున్నారని పద్ధతి మార్చుకోక పోతే వైసీపీ నాయకులకు దేహశుద్ధి చేసే రోజు దగ్గర పడ్డాయని హెచ్చరించారు.

## జగనన్న ఉచిత భోజన క్యాంటీన్‌లో రుచికరమైన భోజనం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఏర్పాటుచేసిన జగనన్న ఉచిత భోజన క్యాంటీన్‌లో నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నారు. వివిధ పనులపై చిలకలూరిపేట వచ్చిన సమీప గ్రామాల ప్రజలతోపాటు కార్మికులు, యాచకులు, అన్నార్తులు ఈక్యాంటీన్‌లో అందుతున్న భోజనాన్ని స్వీకరిస్తూ కడుపులు నింపు కుంటున్నారు. తల్లులు తమ బిడ్డలకు కూడా జగనన్న ఉచిత భోజనాన్ని అందిస్తూ మల్లెల రాజేష్ అన్న సేవలను కొనియాడుతున్నారు. జయహో... రాజేష్ అన్న అంటూ ఆయన సేవలను కీర్తిస్తున్నారు. 28వ వార్డు వైఎస్సార్ సీపీ యూత్ ప్రెసిడెంట్ జిలాని, షేక్ బుడే, మాబు, రాజశేఖర్‌లు క్యాంటీన్‌లో సేవలందిస్తున్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

తమ డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీలు చేస్తున్న సమ్మె మాచర్ల పట్టణంలో బుధవారం కొనసాగింది. తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తాము సమ్మె విరమించమని కుండలు బద్దలు కొట్టి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమ్మె శిబిరంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఉషారాణి, ఇందిర, కాకర్ల పద్మావతి, శాంతలత, కోటేశ్వరి, సుందరలీల, శారద, దుర్గా శివలక్ష్మి, రుక్మిణి, జయలక్ష్మీ, శివపార్వతీ, లీలావతి, వెంకటరమణ, సైదమ్మ, చిలకమ్మ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పై గిరిజనులకు అవగాహన

మాచర్ల, మేజర్‌న్యూస్:

ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ స్కీమ్ గురించి పట్టణ గిరిజనులకు బుధవారం కమీషనర్ ఇవి రమణబాబు అవగాహన కల్పించారు. పట్టణంలోని గిరిజనులను ఉద్దేశించి కమీషనర్ మాట్లాడుతూ (పిఎం-జన్మన్) గురించి మాట్లాడుతూ సదరు పథకం క్రింద గిరిజనులకు పక్కా ఇల్లు, కుళాయి, విద్యుత్, రహదారి, విద్య తదితర 22 పథకాలు వర్తిస్తాయని వివరించారు. కార్యక్రమంలో ఐటిడిఏ అధికారి ధనుంజయ,



సిచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు గిరిజనులు పాల్గొన్నారు.